క్లుప్తంగా

సాహిత్యంతో మానవ మనుగడ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మూర్తి, చిత్రంలో సంఘ సభ్యులు

సీటీఆర్‌: సమాజానికి సాహిత్య అవసరం ఉందని, సాహిత్యం లేకపోతే, మానవ మనుగడలో సంతోషం ఉండదని కళా గౌతమి వ్యవస్థాపకుడు డాక్టర్‌ బీవీఎస్‌ మూర్తి అన్నారు. స్థానిక కందుకూరి వీరేశలింగం నాటక సమాజం ప్రాంగణంలో సంస్థ ప్రతి రెండో ఆదివారం నిర్వహించే రచయితల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంవీ రమేష్‌ రచించిన జానకీరాముల జీవనయానం అనే పుస్తకాన్ని బీవీఎస్‌ మూర్తి ఆవిష్కరించారు. మహా శివరాత్రి సందర్భంగా శివునిపై అలంకారాలతో, అద్భుత పద బంధాలతో పద్యాలను రాసి కవులు అలరించారు. ఈ సభలో ఎస్‌ఏల్‌ విశ్వనాథ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ అద్దేపల్లి సుగుణ మాట్లాడుతూ శివతత్వాన్ని చక్కని పద్య రూపంలో పాడి అలరించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్‌ పీవీబీ సంజీవరావు మాట్లాడుతూ కవిత్వం, కవుల వల్ల సమాజంలో మార్పు వస్తుందన్నారు. ప్రతి నెలా రెండో కొత్త పుస్తకాన్ని పరిచయం చేయాలని నిర్ణయించామని, ఆసక్తి ఉన్నవారు ముందుగా తెలియజేయాలని కోరారు. కవులు, రచయితలు వీవీ సుబ్రహ్మణ్యం, డాక్టర్‌ బీహెచ్‌వీ రమాదేవి, డాక్టర్‌ సప్పా దుర్గాప్రసాద్‌, మల్లె మొగ్గల గోపాలరావు, వాగంటి మాలతి కవితాగానంతో, కొందరు శివునిపై సినీ గీతాలతో అలరించారు.

మహాన్న సమారాధనలో మంత్రి వేణు సేవలు



అన్న సమారాధనలో ప్రసాదం వడ్డిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్‌: మహా శివరాత్రిని పురస్కరించుకుని కాటేరిసిటీ బీ–బ్లాక్‌లో ఉన్న ఉమాపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాన్న సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్‌ సీపీ రూరల్‌ కో–ఆర్డినేటర్‌ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సేవలందించారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ శివరాత్రి పండుగ ప్రతిఒక్కరి జీవితంలో కొత్త శక్తిని తెచ్చి, లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నానన్నారు. అభివృద్ధిలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేయడంలో, రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి విజయాన్ని చేకూర్చాలని కోరానని వివరించారు. తొలుత ఆలయ ధర్మకర్త దుంగాకంటి మంత్రి వేణుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్‌ ఎంపీ నక్కా రాజబాబు, కాటేరిసిటీ గ్రామ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారీ స్క్రీన్‌పై సిద్ధం సభ వీక్షణ



కడియంలో భారీ స్క్రీన్‌పై సిద్ధం కార్యక్రమాన్ని తిలకిస్తున్న పార్టీ శ్రేణులు

కడియం: మేదరమెట్లలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం సభను స్థానిక దేవీచౌక్‌ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రజలు వీక్షించారు. రాష్ట్ర మంత్రి, వైఎస్సార్‌ సీపీ రూరల్‌ కో–ఆర్డినేటర్‌ చెల్లుబోయిన వేణు ఏర్పాటు చేసిన ఈ స్క్రీన్‌పై సీఎం జగన్‌ సభను స్థానికులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ–జనసేన అభ్యర్థి ప్రచారం

సీటీఆర్‌: టీడీపీ, జనసేన పార్టీల రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిరెడ్డి వాసు ఆదివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. స్థానిక జెమిని గ్రౌండ్‌లో టీడీపీ, జనసేన ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పలు ప్రాంతాల్లో బైక్‌ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌ నాయుడు, ఇరు పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ పోటీ

రాజమహేంద్రవరం సిటీ: ప్రతి పౌరుడికి ఉచిత విద్య, వైద్యం, సత్వర న్యాయం, పేదరిక నిర్మూలన తదితర ఆశయాలతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు భారతీయ జవాన్‌ కిసాన్‌ పార్టీ (బీజేకేపీ) రాజమహేంద్రవరం పార్లమెంట్‌ అభ్యర్థి బంగారు కృష్ణమూర్తి చెప్పారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ నేషనల్‌ కో–ఆర్డినేటర్‌ సుదర్శి మోహనరావు తమ ఆజెండా వివరించారు.

నగరానికి నూతన శోభ



అద్భుతంగా తయారవుతున్న పుష్కరఘాట్‌ – వై.జంక్షన్‌ రోడ్డు



డివైడర్‌పై ఆకట్టుకుంటున్న ఆర్నమెంటల్‌ లైటింగ్‌

- శరవేగంగా పుష్కరఘాట్‌ – వై.జంక్షన్‌ జీఎన్‌టీ రోడ్డు పనులు
- రూ. 5 కోట్లతో ఆధునీకరణ

రాజమహేంద్రవరం సిటీ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పుష్కరఘాట్‌ – వై.జంక్షన్‌ జీఎన్‌టీ రోడ్డు ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నగర సుందరీకరణ సేవల్లో కార్పొరేషన్‌ పలు జంక్షన్లను అభివృద్ధి చేస్తుంది. దీనిలో భాగంగా రూ. ఐదు కోట్లతో ఒకటిన్నర కిలోమీటర్ల మేర రోడ్డు ఆధునీకరణ పనులు చేపట్టింది. రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీలు వెడల్పు చేయడం, డివైడర్ల నిర్మాణం జరుగుతోంది. డివైడర్లలో మొక్కలు నాటడంతో పాటు దారి పొడవునా రహదారికి మరింత అందాన్నిచ్చేలా ఆర్నమెంటల్‌ లైటింగ్‌ ఏర్పాటు చేశారు.

ఆధునికంగా..

ఈ కిలోమీటరున్నర పొడవునా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధి చేపట్టారు. ఆధునీకరిస్తున్న ఈ ప్రధాన రహదారిలో అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాలు ఉన్నాయి. పుష్కరఘాట్‌, పుష్కరప్లాజా, ఎస్‌ఈజీ హోం, పోలీస్‌ కార్యాలయం, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, బ్రహ్మజోష్యుల సుబ్రహ్మణ్యం మైదానం, ఓపెన్‌ ఎయిర్‌ థియేటర్‌, వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం, త్రిటౌన్‌ పోలీస్‌ స్టేషన్‌, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా న్యాయస్థానాల సముదాయం, అంబేద్కర్‌ జంక్షన్‌, గోకవరం బస్టాండ్‌, బీఎస్‌ఎన్‌ఎల్‌ ప్రధాన కార్యాలయం, సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం, పోలీస్‌ అతిథి గృహం, ఫైర్‌ స్టేషన్‌, ది ఆర్యాపురం కోపరేటివ్‌ అర్బన్‌ బ్యాంక్‌, జిల్లా పశు వైద్య అధికారి కార్యాలయం, దేవీచౌక్‌ అమ్మవారి ఆలయం, గోదావరి రైల్వే స్టేషన్‌, దామెర్ల రామారావు ఆర్ట్‌ గ్యాలరీ, కంబాల చెరువు తదితర ప్రాంతాలను కలుపుతూ వై.జంక్షన్‌ వరకూ కొనసాగుతుంది.

ముంపు నుంచి విముక్తి..

ఈ రహదారి ఆధునీకరణ పూర్తయితే నగరానికి మరింత శోభ చేకూరుతుంది. తరచూ ముంపునకు గురయ్యే ఈ ప్రాంతాన్ని ముంపు బారి నుంచి కాపాడేందుకు పెద్ద ఎత్తున కాలువల నిర్మాణం చేపట్టారు. అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజ్‌ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మురుగు కాలువలతో ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉండేలా అధికారులు నిర్మాణాలు చేపట్టారు.

నూతన శోభ



పుష్కరఘాట్‌ నుంచి వై.జంక్షన్‌ వరకూ అద్భుతమైన రహదారిని నిర్మిస్తున్నారు. అందమైన ఆర్నమెంటల్‌ లైటింగ్‌తో పాటు దారి పొడవునా పూలమొక్కలతో ఆహ్లాదకరంగా ఉంది. నగరానికే ఈ రహదారి నూతన శోభను తీసుకువస్తుంది.

– మరడ దేవీశ్వరి, రాజమహేంద్రవరం

అభినందనీయం



నగర పాలక సంస్థ చేపట్టిన ఆధునీకరణతో నగరం సుందరంగా తయారవుతోంది. రూ.కోట్లతో పలు ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. నగర పాలక సంస్థ అధికారుల కృషి అభినందనీయం.

– చిటికెన వెంకట రమణ (అంబికా రమణ), రాజమహేంద్రవరం

సంక్షేమ పథకాలతో మహిళల ఆర్థికాభ్యున్నతి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణు
- 8,481 మంది లబ్ధిదారులకు రూ.15.64 కోట్ల వైఎస్సార్‌ చేయూత జమ



నమూనా చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న మంత్రి వేణు, షర్మిలారెడ్డి తదితరులు

రాజమహేంద్రవరం రూరల్‌: కష్టం మినహా కల్మషం తెలియని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన అక్కచెల్లెమ్మలకు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌ చేయూత పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించారని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్‌ సీపీ రూరల్‌ కో–ఆర్డినేటర్‌ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్‌ మండలానికి సంబంధించి ఆదివారం హుకుంపేటలో జరిగిన వైఎస్సార్‌ చేయూత నాలుగో విడత కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి వేణు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాటను నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలో నాలుగో విడతగా వైఎస్సార్‌ చేయూత పథకంలో 8,481 మంది లబ్ధిదారులకు రూ.15.64 కోట్లను జమ చేయగా, గత నాలుగు విడతల్లో అక్కచెల్లెమ్మలకు రూ.60 కోట్ల మేర అందించినట్టు స్పష్టం చేశారు. పేద మహిళలను ఆర్థికంగా ఆదుకోవాలన్న ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌ చేయూతను ప్రవేశపెట్టారన్నారు. గత పాలకుడు ద్వారా రుణ మాఫీ చేస్తానని నమ్మించి, మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, రుణ మాఫీ ద్వారా ఆసరా కల్పించి, నిజమైన పాలనను చూపించిన నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, అందుకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులని మంత్రి పేర్కొన్నారు. అమ్మఒడి పథకం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపిందని దోహదం చేసిందన్నారు. రాష్ట్ర హౌసింగ్‌ కార్పొరేషన్‌ వైస్‌చైర్పర్సన్‌ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ దళారీ వ్యవస్థ లేకుండా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే పథకాల ప్రయోజనాన్ని నేరుగా అందిస్తున్నారన్నారు. టీడీపీ నేతలు కోర్టులో కేసులు వేయడం వల్ల ఇళ్ల స్థలాల పంపిణీలో జాప్యం జరిగిందన్నారు. త్వరలోనే ప్రతిఒక్కరికీ ఇంటి స్థలాలిచ్చే బాధ్యతను మంత్రి వేణు, తాను తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలకు వైఎస్సార్‌ చేయూత చెక్కును మంత్రి వేణు, షర్మిలారెడ్డి, పార్టీ నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రేలంగి వీరవెంకట సత్యనారాయణ, మాజీ వైస్‌ ఎంపీపీ నక్కా రాజబాబు, స్థానిక నాయకులు పసలపూడి శ్రీనివాసరావు, మేడి త్రిమూర్తులు, బండి నాగేశ్వరరావు, సుందరపల్లి అనిల్‌, పిన్నమరెడ్డి సూర్యచంద్రరావు, పరిమి దుర్గారావు, ఇబ్రహీం బాషా, మీరావలీ, కామిరెడ్డి పెదకాపు, సేమాని సుశీల, కుడిపూడి పద్మ, గాడె అనూరాధ, పేట రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేమగిరిలో పోలీసు కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కడియం: ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కడియం పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌ బి.తులసీధర్‌ కోరారు. సాయుధ బలగాలతో వేమగిరిలో ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అందుకు పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఎంపీ మార్గాని భరత్‌ రామ్‌
- వైఎస్సార్‌ చేయూత నాలుగో విడత పంపిణీ



వైఎస్సార్‌ చేయూత చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న ఎంపీ భరత్‌ రామ్‌

ప్రకాశం నగర్‌: రాజమహేంద్రవరం నగరాభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని, ఈ అభివృద్ధి మరింత జరగాలంటే వైఎస్సార్‌ సీపీని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని ఎంపీ, పార్టీ సిటీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్‌ మార్గాని భరత్‌రామ్‌ అన్నారు. ఆదివారం స్థానిక సుబ్రహ్మణ్యం మైదానంలో వైఎస్సార్‌ చేయూత నాలుగో విడత లబ్ధి పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంపీ భరత్‌ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి జరిగిందంటేనే ఓటు వేయాలని అభ్యర్థించారు. గతంలో ఒకే కుటుంబానికి చెందిన టీడీపీ నేతలు 16 ఏళ్లు అధికారాన్ని అనుభవించారే కానీ, నగరానికి కానీ, ప్రజలకు కానీ ఒక్క మంచి పని కూడా చేయలేదని విమర్శించారు. తాను అభివృద్ధి చేశానని భావిస్తేనే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అక్రమార్జన కోసమే వారు రాజకీయాల్లో ఉంటున్నారని ధ్వజమెత్తారు. తాను ప్రజలకు సేవ చేయడానికే, నగరాభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. గత పుష్కరాలకు రూ.2 వేల కోట్లు నగరాభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తే.. ఆద్దంగా కాజేశారన్నారు. తాను ఎంపీగా కేవలం రెండేళ్లలో రూ.400 కోట్లతో నగరం రూపు తీర్చిదిద్దానని చెప్పారు. వర్షే వ్యాపారాలతో ప్రజలను పీడించుకు తినేవారు రాజకీయాల్లోకి రాకూడదని, వారివల్ల ప్రజలు మరింత వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు తీసుకొచ్చారని, పేద విద్యార్థులు కూడా వైద్య విద్య అభ్యసించే అవకాశం కల్పించారని తెలిపారు. ఇప్పటి వరకూ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఎన్నికలకు ముందే అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా, తాను రాజమహేంద్రవరం ఎమ్మెల్యేగా గెలిస్తే.. నగరవాసులకు 24 గంటలూ శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని, ప్రపంచ పటంలో మంచి గుర్తింపు తేవాలన్నదే తన కోరిక అని తెలిపారు. అనంతరం వైఎస్సార్‌ చేయూత పథకం కింద రూ.20,24,25,000ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

ఆర్టీసీకి రూ.10.91 లక్షల శివరాత్రి ఆదాయం

రాజమహేంద్రవరం సిటీ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నాలుగు ఆర్టీసీ డిపోల నుంచి నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా రూ.10,91,730 ఆదాయం లభించిందని జిల్లా ప్రజారవాణా అధికారి షర్మిల అశోక తెలిపారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, గోకవరం డిపోల నుంచి 59 బస్సులు నడపడం ద్వారా 29,400 మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చామని వివరించారు.

'ప్రైవేటు' ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్ల ప్రవేశాలకు ఆన్‌లైన్‌ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకూ 800 దరఖాస్తులు వచ్చాయని, ఆసక్తిగల అభ్యర్థులు సీఎస్‌ఈ.ఏపీ.జీఓవీ.ఇన్‌ వెబ్‌సైట్‌లో ఈ నెల 25 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సావిత్రీబాయి పూలే వర్ధంతి

ప్రకాశం నగర్‌: సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం స్థానిక గణేష్‌ చౌక్‌ వద్ద ఉన్న బీసీ హాస్టల్‌లో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే సంఘ సంస్కర్త మహిళా విద్య కోసం పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరు బాబూరాజేంద్రప్రసాద్‌, దారా ఏసురత్నం, పాము బాబూరావు, ముమ్మిడి సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

కడియం: దుళ్లలో అక్రమంగా మద్యం బాటిళ్లు అమ్ముతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4 బీరు బాటిళ్లు, 12 విస్కీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌ బి.తులసీధర్‌ తెలిపారు. ఆదివారం ఎస్సైలు బి.నాగదుర్గాప్రసాద్‌, బి.శ్రీకృష్ణసాయి దాడి చేసి, దుళ్ల గ్రామానికి చెందిన బొల్లం రాజు, కట్టుంగ నాగరాజును అరెస్టు చేశారని చెప్పారు.



గ్లో గార్డెన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ భరత్‌, కమిషనర్‌ దినేష్‌కుమార్‌

అందజేశారు. కార్యక్రమంలో రుడా చైర్మన్‌ రౌతు సూర్యప్రకాశరావు, సిటీ పార్టీ పరిశీలకులు రాపాక రామచంద్రరావు, వాసంశెట్టి గంగారాజ్‌, వడ్డీ మల్లికార్జునరావు, ఏడిద సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

గ్లో గార్డెన్‌ ప్రారంభం

లాలాచెరువు జంక్షన్‌ నుంచి క్వారీ మార్కెట్‌కు వెళ్లే దారిలో రూ.4.4 కోట్లతో నిర్మించిన గ్లో గార్డెన్‌ను ఎంపీ భరత్‌రామ్‌ ప్రారంభించారు. రుడా చైర్మన్‌ రౌతు సూర్యప్రకాశరావు, కమిషనర్‌ కె.దినేష్‌ కుమార్‌, కార్పొరేషన్‌ అధికారులు, పలువురు వైఎస్సార్‌ సీపీ నాయకులతో కలిసి పార్కును వీక్షించారు. అనంతరం 50వ డివిజన్‌లో రూ.40 లక్షలతో నిర్మించిన ఎస్సీల కాలనీ పార్కును, రూ.40 లక్షలతో నిర్మించిన రెవెన్యూ కాలనీ పార్కును ఎంపీ ప్రారంభించారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల అంతజేత

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తలారి వెంకటశ్రీధర్‌కు రూ.4 లక్షలు, దుంగ సంధ్యకు రూ.3.5 లక్షలు, కొడమాటి శివరామకృష్ణకు రూ.ల‌క్ష మంజూరైంది. ఈ చెక్కులను ఎంపీ భరత్‌ అందజేశారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేశారు



వైఎస్సార్‌ సీపీలో చేరిన వారితో మంత్రి వేణుగోపాలకృష్ణ



సోము సతీష్‌కు పార్టీ కండువా వేస్తున్న మంత్రి వేణు, జక్కంపూడి గణేష్‌

- గోరంట్లపై మంత్రి వేణు మండిపాటు
- టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌ సీపీలో 300 మంది చేరిక

రాజమహేంద్రవరం రూరల్‌: ప్రజలు ఓటేసి గెలిపించిన రూరల్‌ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి ఐదేళ్లుగా ప్రజా సమస్యలను గాలికొదిలేసి, మరలా ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్‌ సీపీ రూరల్‌ కో–ఆర్డినేటర్‌ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ విమర్శించారు. ఆదివారం కాటేరిసిటీ ఏ–బ్లాక్‌లో కుడిపూడి సతీష్‌ ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్‌ కుడిపూడి వీరవేణి, దేవిశెట్టి పుష్పవతి, కడప సూర్యవతి, చిన్ని సూరిబాబు, బొజ్జ సత్తిబాబు తదితరులు సుమారు 300 మంది టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్సార్‌ సీపీలో చేరారు. వారికి మంత్రి వేణుగోపాలకృష్ణ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరంట్ల దత్తత తీసుకున్న కాటేరిసిటీ గ్రామంలో రాజీవ్‌ గృహకల్ప సముదాయంలో ఫ్లాట్ల మధ్యలో మురుగు నిల్వ ఉండడంతో ప్రజలు దుర్భర జీవితం అనుభవిస్తున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. స్వర్గతమన బాధ్యత కార్యక్రమంలో భాగంగా రాజీవ్‌ గృహకల్ప ఫ్లాట్ల మధ్య ఉన్న మురుగును పూర్తిగా తొలగించి, ప్రజా సమస్యను పరిష్కరించామన్నారు. రూరల్‌ నియోజకవర్గ పార్టీ కో–ఆర్డినేటర్‌గా వచ్చిన తర్వాత 45 రోజుల్లోనే రూ.35 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, కులమతాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు సచివాలయ, వలంటీర్‌ వ్యవస్థ ద్వారా గుమ్మం వద్దకే అందిస్తున్నట్టు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ ఎంపీపీ నక్కా రాజబాబు, మాజీ సర్పంచ్‌ రుంకాని రుమణమ్మ, మాజీ ఎంపీటీసీ కాకరపల్లి అప్పారావు, పార్టీ నాయకులు దండంగి ప్రభు, రుంకాని రవికుమార్‌, గొర్రెల రమణ, దర్శదరపు శ్రీనివాస్‌, పుల్లా ప్రసన్నకుమార్‌రెడ్డి, కాకర్ల మణి తదితరులు పాల్గొన్నారు.

కుడిపూడి కుటుంబ సభ్యులను కలిసిన మంత్రి

మాజీ సర్పంచ్‌ దివంగత కుడిపూడి సత్యనారాయణ కుటుంబ సభ్యులను మంత్రి వేణుగోపాలకృష్ణ ఆదివారం వారి నివాసంలో కలిశారు. గ్రామాభివృద్ధికి కుడిపూడి చేసిన సేవలను కొనియాడారు.

కాతేరులో సోము సతీష్‌ ఆధ్వర్యంలో 500 మంది చేరిక

రాజమహేంద్రవరం రూరల్‌: సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వెల్ఫేర్‌ పాలనలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిచ్చారని, వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం రాత్రి కాతేరు సెంటర్‌లో జనసేన, టీడీపీ నుంచి సోము సతీష్‌ ఆధ్వర్యంలో సుమారు 500 మంది వైఎస్సార్‌ సీపీలో చేరారు. వారికి మంత్రి వేణుగోపాలకృష్ణ, పార్టీ యువజన విభాగం రీజనల్‌ కో–ఆర్డినేటర్‌ జక్కంపూడి గణేష్‌ పార్టీ కండువా వేసి, సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో రూరల్‌ నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ ఎంపీపీ నక్కా రాజబాబు, కాతేరు సొసైటీ అధ్యక్షుడు ఆచంట కళ్యాణ్‌, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యెజ్జు వాసు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీపార్లర్లపై పోలీసుల దాడులు

నిర్వాహకురాలి అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): బ్యూటీ పార్లర్‌లో మసాజ్‌ సెంటర్‌ నిర్వహిస్తున్న మహిళను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వివరాల్లోకి తే.. నగరంలోని పలు బ్యూటీ పార్లర్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు జిల్లా ఎస్పీ పి.జగదీష్‌కు సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన ఎస్పీ.. పోలీసు బృందాలను రంగంలోకి దింపి, అన్ని బ్యూటీ పార్లర్లపై ఆదివారాలో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో దానవాయిపేటలోని టీడీపీ బ్యాంకుపైన జె.గౌతమి అనే మహిళ జే7 పేరుతో స్పా సెంటర్‌ను నిర్వహిస్తోంది. దీనిపై ప్రకాశ్‌నగర్‌ పోలీసులు దాడి చేశారు. ఆ సమయంలో స్పాలో మసాజ్‌లు చేయించుకుంటున్న నలుగురు పోలీసులకు పట్టుబడ్డారు. నిర్వాహకురాలిపై కేసు నమోదు చేశారు. పోలీసులకు పట్టుబడిన వారిలో ఓ రెవెన్యూ ఉద్యోగి ఉన్నాడు.

31న చదరంగం పోటీలు

ప్రకాశం నగర్‌: శ్రీ చెస్‌ 64 అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 31న శ్రీస్వామి వివేకానంద ఏపీ స్టేట్‌ ఓపెన్‌ ర్యాపిడ్‌ చదరంగం పోటీలు స్థానిక అల్లూరి సీతారామరాజు (స్వామి) ఫెషన్‌ హాలులో నిర్వహిస్తున్నట్టు చెస్‌ అకాడమీ చీఫ్‌ కోచ్‌ పి.హరిప్రసాద్‌, మరో ప్రతినిధి కె.ఆంజనేయప్రసాద్‌ తెలిపారు. ఆదివారం స్థానిక తిలక్‌ రోడ్డులో ఆదిరెడ్డి శ్రీనివాస్‌ బ్రోచర్లు, పోస్టర్‌ను విడుదల చేశారు.

కోటసత్తెమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

నిడదవోలు రూరల్‌ : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. దర్శనాలు, ప్రసాదం, పూజా టిక్కెట్లు, ఫోటోలు అమ్మకంతో రూ.1,27,975 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈఓ, అసిస్టెంట్‌ కమిషనర్‌ వి.హరిసూర్యప్రకాష్‌ తెలిపారు.

సినిమాలు

శ్యామల		భీమా
సూర్యమహల్‌		సైతాన్‌
సూర్యప్యాలెస్‌		ఊరుపేరు భైరవకోన
స్వామి		భీమా
శివజ్యోతి		భీమా
అనన్య		ప్రేమలు
రాజా		భీమా
ఊర్వశి		హనుమాన్‌
రంభ		ఠాగూర్‌ గోల్డ్‌ (రీ రిలీజ్‌), వ్యూలెస్‌ బ్యాయ్స్‌
మేనక		బాబూరావు, కెలిడోస్కోప్‌, ఊర్వశివో రాక్షసివో
అప్సర		గామి
కుమారి		గామి
నామవరం		
విజన్‌ మహల్‌		భీమా
ధవళేశ్వరం		
మురళీకృష్ణ		గామి
కడియం		
వెంకటసూర్య		భీమా